ప్రజాశక్తి
ఆదివారం 18 డిసెంబర్ 2022 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్, ఏఎస్పీ, ఆర్డీవో

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-దరిశి

ఈ నెల 20వ తేదీన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆర్డీవో సందీప్, ఏఎస్పీ నాగేశ్వరరావు, మద్దిశెట్టి శ్రీధర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ ప్రదేశాన్ని, రోడ్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, డిఎస్‌పి వి.నారాయణస్వామిరెడ్డి, సిఐ జె.రామకోటయ్య, ఎస్ఐ రామక్రిష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని

రెగ్యులర్ చేయాలి

- కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాలు మారుస్తున్న కేంద్రం
- సిఐటియు జిల్లా మహాసభలో ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-చీరాల

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. చీరాల అంబేద్కర్ భవనంలో జరిగిన సిఐటియు బాపట్ల జిల్లా మహాసభల ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పనిచేస్తున్న ప్రభుత్వ స్కీం వర్కర్లకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విధానాల కారణంగా దేశవ్యాప్తంగా కార్మికులు అనేక హక్కులు, రాయితీలను కోల్పోతున్నారని చెప్పారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం మారుస్తోందన్నారు. ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేస్తోందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ.. రెండూ బిజెపికి సాగిలపడి పనిచేస్తున్నాయన్నారు. కృష్ణపట్నం పోర్టును ఆదానీ కంపెనీకి అప్పజెప్పడంలో, విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడంలో రెండు పార్టీల విధానాలూ రాష్ట్రంలో ఒకే విధంగా ఉన్నాయన్నారు. ప్రారంభ సభకు ముందు సిఐటియు ▶ 2లో

నేడు 'మతోన్మాదం-రాజ్యాంగ విలువలు'పై చర్చావేదిక

ప్రధాన వక్తగా పాల్గొననున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్వర్యంలో స్థానిక ఎల్‌బిజి భవన్‌లో 'మతోన్మాదం-రాజ్యాంగ విలువలు-ప్రజలపై ప్రభావాలు..' అనే అంశంపై చర్చా వేదిక ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు వేదిక జిల్లా కన్వీనర్ ఎవి.పుల్లారావు, జిల్లా నాయకులు ఎస్‌డి.సర్దార్ తెలిపారు. చర్చావేదికలో ప్రధాన వక్తగా ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు పాల్గొంటారని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ, సార్వభౌమత్వం వంటి రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తుందన్నారు. చర్చావేదికలో ప్రజ లు, ప్రజాతంత్ర శక్తులు, మేధావులు, విద్యావంతులు పాల్గొనాలని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటనను

జయప్రదం చేయండి

- మంత్రి మేరుగ నాగార్జున
- 4 వేల మంది విద్యార్థులు తమ తల్లులతో కలిసి హాజరయ్యేలా ఏర్పాట్లు

మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో శనివారం చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామంలోని ఆలపాటి వెంకట రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో సమావేశం జరిగింది. మంత్రి నాగార్జున మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడానికి ఈ నెల 21వ తేదీన చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో విద్యారంగం కొత్త పుంతలు తొక్కుతుందని, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోయే అంశంగా ఆయన అభివర్ణించారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తదుపరి వేమూరు నియోజకవర్గంలో బైజ్యూస్ యాప్‌ను సీఎం ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడతారని చెప్పారు. ఆర్భాటాలకు దూరంగా ఉండే రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టిన రోజును విద్యార్థుల మధ్య జరుపుకోవడం సంతోషదాయకమన్నారు.

కలెక్టర్ కె.విజయకృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని యడ్లపల్లి పాఠశాలలో ▶ 2లో

రెగ్యులర్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ నాయకులు ఐవి.ప్రసాద్‌రావు జెండా ఆవిష్కరించారు. సభకు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు మణిలాల్ అధ్యక్షత వహించారు. సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందార్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య, సిఐటియు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎలిజిబిత్రేఖ, సిఐటియు నాయకులు బత్తుల హనుమంతరావు, తిరుమలరెడ్డి, సిహెచ్.వీరాంజనేయులు, ఎన్ బాబురావు, ఎం వసంతరావు, జి సుధాకర్, కె.శరత్‌బాబు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు బాల భాస్కరరావు, యుటిఎఫ్ నాయకులు కె.వీరాంజనేయులు, ఎన్జీవో అసోసియేషన్ నాయకులు బి.హరిప్రసాద్‌రావు, కెవిపిఎస్ నాయకులు ఎల్.జయరాజు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. నాలుగువేల మంది విద్యార్థులు తమ తల్లులతో కలసి హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సీఎం సభకు విద్యార్థులు హాజరయ్యేందుకు అవసరమైన 100 ఆర్టీసీ బస్సులు సిద్ధం చేయాలన్నారు. శాసన మండలి సభ్యులు, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజును విద్యార్థులతో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. శాసన మండలి సభ్యులు ఎన్.అప్పిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను పండగ వాతావరణంలో జరపాలన్నారు. మంత్రి మేరుగ నాగార్జున ముందుగా సీఎం సభ ప్రాంగణం ఏర్పాటు పనులు, హెలీప్యాడ్ ప్రాంతంలో ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చేపట్టాల్సిన పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఉన్నత విద్య రాష్ట్ర సలహాదారులు సాంబశివారెడ్డి, పాఠశాల విద్యా కమిషనర్ కె.భాస్కర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్

పంటను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్

మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎన్,నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్, నాగరాజు, జిల్లా నాయకులు వై వి కష్ణారావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్ భారతి మండలంలోని గొర్లమెట్ట, వేములపాడు, మద్దులూరు గ్రామాలలో తుఫాను వలన ముంపు గురైన పొగాకు, మిర్చి పంట పొలాలను పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పత్తి, మిర్చితో పాటు పొగాకు పంటతో సహా అన్ని పంటలు దెబ్బతిన్నాయని, తిరిగి పంట వేసుకునేందుకు ప్రభుత్వం రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద రూ.25 వేలు ఇవ్వాలని చెప్పారు. నీట మునిగిన పంటలను త్వరగా ఎన్యుమరేషన్ చేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

యువకేర్ వెల్ఫేర్ సొసైటీకి జాతీయ అవార్డు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాంతంలో యువకేర్ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలకుగాను జాతీయ స్థాయి లో అవార్డు సొంతం చేసు కుంది. ఈ సొసైటీ నిరుపేదలకు చదువుకు, వివాహ కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలను చేస్తుంది. అనతి కాలంలో సేవా కార్యక్రమంలో ఆ సొసైటీ ప్రత్యేక గుర్తింపు పొందింది. 'ఐ వాలెంటీర్ జాతీయ అవార్డ్స్' ముంబై వారు బెంగుళూరులోని అశోక్ హొటల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి మార్కాపురంలోని 'యువ కేర్ వెల్ఫేర్ సొసైటి' ఎంపికైంది. వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టిన సందర్భంగా జిల్లా నుంచి యువ కేర్ వెల్ఫేర్ సొసైటీకి అవార్డు ప్రకటించారు. ఈ అవార్డును ఐ వాలెంటీర్ సంస్థ నిర్వాహకులు హినా చేతుల మీదుగా సొసైటీ అధ్యక్షుడు షేక్ మహ్మద్ ఆరీఫుద్దీన్ శనివారం అందుకున్నారు.

సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి కురిచేడు

కురిచేడు సిఐటియు మండల మహాసభ స్థానిక పంచాయితీ ఆఫీసు పక్కన ఉన్న బిల్డింగ్ నందు శనివారం జరిగింది. ఈ సభకు మండలంలోని అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, స్వచ్ఛ భారత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సభకు దర్శి సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జిల్లా సిఐటియు అధ్యక్షులు యం. రమేష్ పాల్గొని మాట్లాడారు. సిఐటియు ఉద్యమం గురించి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దారుణమని అన్నారు. కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి అన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాల్మన్, కార్యదర్శిగా ఎం నాగ మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా యు. నాగేంద్రం, సహాయ కార్యదర్శిగా విజయ, కోశాధికారిగా షేక్ ఫాతిమాను ఎన్నుకున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-పిసిపల్లి

ఈ నెల 14వ తేదిన ఒంగోలులోని ఆనంద్ మినిస్టేడియంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో పెదఅలవలపాడుకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు కరుణకుమారి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్-14 విభా గంలో పి.దినేష్, వై.చైతన్య, జి.ప్రి యాంక, పి.జ్యోతిక, ఎం.శివాని, అండర్-17 విభాగంలో కె.అనూఖ్, కె.వెంకటరావు, వై.నవ్య, కె.కృష్ణవేణి, వి.బాజీలు ప్రతిభ కనబరిచినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

జరుగుమల్లి: మండలంలోని కె బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు సాఫ్టుబాల్, బేస్‌బాల్, ఫుట్‌బాల్ ఆటలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎస్ లక్ష్మణ్ నారాయణ శనివారం తెలిపారు. ఒంగోలులో జరిగిన జిల్లా జట్టు స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ అండర్ 14 విభాగం ఎంపికలో సాత్విక్, చీమకుర్తిలో జరిగిన సాఫ్టుబాల్ జిల్లా జట్టు అండర్ 17 విభాగంలో కె.రమ్య, ఇ అమీత్, అండర్ 14లో రె బన్నీ అండరు 17 విభాగంలో పి.చంద్ర, టి.రూపశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు రాష్ట్రంలో వివిధ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బడతల శ్రీనివాసులు తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

వెలుగు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిడిఓ పి అజిత క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా నుండి విచ్చేసిన రెవరండ్ ఫాదర్ రవి క్రీస్తు పుట్టుక అంశాలపై సందేశాన్ని వినిపించారు. అనంతరం ఈ నెల 21వ తేదీన ప్రారంభించనున్న చేయూత మహిళ మార్ట్‌ను ఎపిఎం బెజ్జం రమేష్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు ఎం వెంకట్రావు, సిహెచ్ గోవిందమ్మ, కవిత, పద్మజ, మహిళలు విఓఏలు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-దరిశి

సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తాళ్ళూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డిలు అన్నారు. శనివారం తాళ్లూరు హైస్కూల్ నందు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేరుతో సైన్స్ విజ్ఞాన కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం సర్పంచి వలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రమాదాల నివారణకు సహకరించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ భాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే అవకాశాలున్న పలు ప్రాంతాలలో వాహనదారులకు ప్రమాదాల పట్ల అవగాహన కలిగించే సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. వాహనదారులందరూ తమ వాహనాలకు సంబంధించిన ధవపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు, ఇతర అన్ని పత్రాలను గడువుకు ముందే రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. ఆటో యజమానులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ ఖాదర్ బాషా సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కె అనిల్, తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయడమేమనగా , నా క్లయింట్ అయిన తులాబందు వెంకట సురేష్ బాబు S/o (లేటు)వెంకటప్పయ్య R/O శ్రీనివాస్ నగర్ ,చీరాల గారి సంజాయిషీ మేరకు బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా , నా క్లయింట్ గారి తమ్ముడైన తులాబందు రామారావు గారు చీరాల జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No. 31/2021 గా బాపట్ల (అప్పటి ప్రకాశం) జిల్లా , చీరాల మండలం లోని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తుల భాగ పంపిణి (Partition) గురుంచి దావా వేసినారు .ఈ కేసు లో తులాబందు వెంకట సురేష్ బాబు,తులాబందు వెంకట శివ కుమార్ ,శ్రీరామ్ శ్రీధర్ మరియు ఈ ఆస్థి లో సమాన హక్కులు కలిగిన ముగ్గురు D3,D4,D5 ను ప్రతివాదులుగా చేర్చారు . ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులు అన్నియు కూడా వారికీ సంక్రమించిన ఉమ్మడి ఆస్తులు సమాన హక్కులు కలవు ,ప్రతివాదులు అయిన వారి లో ఒకరు తులాబందు వెంకట శివ కుమార్ ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులను ఎటువంటి సంపూర్ణ హక్కు భుక్తములు లేకుండ , మిగిలిన వారి భాగములతో కలిపి అమ్మకానికి పెట్టిన విషయం ప్రచారములో తెలియవచ్చినది .కావున ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులు గురుంచి దావా కోర్టు వారి ఎదుట పెండింగ్ లో ఉన్నందువలన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తులను ఎవరు కొనరాదు , ఎవరైనా కొన్న యెడల అట్టి క్రయ విక్రయ దస్తావేజులు చెల్లనేరవిగా పరిగణిస్తూ తద్వారా నా క్లయింట్ తీసుకునే చట్టపరమైన క్రిమినల్ మరియు సివిల్ కేసులకు సంబంధితులు భాద్యులు కాగలరు ,కావున హెచ్చరిక చేయడమైనది

SCHEDULE OF THE PROPERTY

Item No1 : Bapatla (Prakasam) District, Chirala Sub-District, Chirala Municipality, Chirala Village - Old Chirala Municipal 12th Ward - present Municipal 19th ward - T.S.No.494, 495, S.No.289/2B1, Near Door No.19-1-14/1 - an extent of Ac.388 Sq. yards vacant site -Bounded by: East: compound wall adjacent to G. Kotaiah site 40-08.,South: Joint compound wall of T. Rajya Lakshmi and N. Hanumantha Rao 96μ-01μμ, %West: Compound wall of adjacent of Main Road 35-07, North: Joint Bata some extent, joint compound wall some extent and joint Bata 86-11.

Item No.2: Bapatla (Prakasam) District, Chirala Sub-District, Chirala Mandal, Chirala Revenue Village - Gandhinagar Panchayat - Block no.28 - S.No.247/2-Door No.28/20 - Plot No.70 - 300 Sq. yards site and RCC building therein - Bounded by:East: Nerella Sasidhar Plot No.65-45-00,South: V. Janardhana Rao Plont No.69 - 60-00,West: Panchayat Road. 45-00,North: Smt. V. Savithri Plot No.71-60-00

Item No.3: Chirala Municipal 9th Ward Bapatla (Prakasam) District, Chirala Sub-District, Chirala Municipality, Chirala Village - Old present Municipal 14th ward - T.S. Ward No.9 - Block No.5 T.S.No.106 equalent to Chirala S.No. 186/3 door No.14-19-7- Shop No.6 - Kamadhenu Complex in an extent of 24 Sq. Yards.

Chirala **SD/-(MUDDANA SURESH CHOWDARY)**
DT : 18-12-2022. **Advocate ,Wood nagar ,Chirala, Ph.No:7013771878**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 1252/2018
ఇన్
ఓ.ఎస్. 72/2011

మల్లెల అల్లూరిరెడ్డి .... పిటీషనరు/వాది
వర్సెస్
కొమ్మాలపాటి రామలక్ష్మమ్మ వగైరా
...... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

9వ రెస్పాండెంట్
కొమ్మాలపాటి రవణమ్మ, తండ్రి: లేట్ పెద్దనర్సు, 45 సం॥లు, గృహిణి, గంటి మోహనచంద్ర బాలయోగి విగ్రహం దగ్గర, అంబేద్కర్‌నగర్
చీమకుర్తి పోస్టు అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌ను పిటిషనరు/వాది చనిపోయిన కొమ్మాలపాటి రామలక్ష్మమ్మ వారసులుగా నిన్ను చేర్చమని పిటీషన్‌ని దాఖలు చేసి అనేక మార్లు కోర్టు వారి ద్వారా అనేక నోటీసులు పంపినప్పటికీ నీవు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున పై కోర్టు వారు పబ్లిక్ నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున నీవు 21-12-2022వ తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల నీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 21-12-2022 **కె.శ్రీనివాస్**
శ్రీమతి కరణం విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం
సెల్:6303654394.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 1251/2018
ఇన్
ఓ.ఎస్. 72/2011

మల్లెల అల్లూరిరెడ్డి .... పిటీషనర్/వాది
వర్సెస్
కొమ్మాలపాటి రామలక్ష్మమ్మ వగైరా
..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

9వ రెస్పాండెంట్
కొమ్మాలపాటి రవణమ్మ, తండ్రి: లేట్ పెద్దనర్సు, 45 సం॥లు, గృహిణి, గంటి మోహనచంద్ర బాలయోగి విగ్రహం దగ్గర, అంబేద్కర్‌నగర్
చీమకుర్తి పోస్టు అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌ను పిటిషనరు/వాది చనిపోయిన కొమ్మాలపాటి రామలక్ష్మమ్మ వారసులుగా నిన్ను చేర్చమని పిటీషన్‌ని దాఖలు చేసి దరిమిలా Set aside order కొరకు మరొక పిటిషన్‌ని దాఖలు చేసి అనేక మార్లు కోర్టు ద్వారా నీకు అనేక నోటీసులు పంపినప్పటికీ నీవు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్న ందున పై కోర్టు వారు పబ్లిక్ నోటీసు ఆర్డర్ చేసి యున్నారు. కావున నీవు తేదీ: 21-12-2022న పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు కేసు విచారించి తీర్మా నించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 21-12-2022 **కె.శ్రీనివాస్**
శ్రీమతి కరణం విజయలక్ష్మి
అడ్వకేట్స్, మార్కాపురం
సెల్:6303654394.

ఆరు నెలలుగా అగచాట్లే

- రెగ్యులర్ డాక్టర్ లేక పశుపోషకుల ఇబ్బంది

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు పశువైద్యశాలలో రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం వలన ఈ హాస్పటల్ పరిధిలో ఉన్న ఏడు గ్రామాల పశు పోషకులు ఆరు నెలలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. నోరులేని మూగజీవులకు జబ్బు చేస్తే పట్టించుకునే నాథుడే లేక ఆవేదన చెందుతున్నారు. పంగులూరు కేంద్రంగా సుమారు 35 ఏళ్ల క్రితం పశు వైద్యశాలను నిర్మించారు. ఈ హాస్పటల్ పరిధిలో పంగులూరుతో పాటు ఆరికట్లవారిపాలెం, జనకవరం, బూదవాడ, కళ్ళం వారిపాలెం, కోటపాడు, చిన్న మల్లవరం గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లోని రైతాంగం వ్యవసాయం సంక్షోభంలోకి కూరుకుపోయి, రైతాంగం నష్టాలను ఎదుర్కొనే సమయంలో పాడిపరిశ్రమ రైతాంగాన్ని ఆదుకొంది. అందువలన ప్రజలు పశు పోషణే ప్రధానంగా జీవిస్తున్నారు. ఈ గ్రామాలలో ప్రస్తుతం 2,300 పశువులు, 10,200 గొర్రెలు, 670 మేకలు ఉన్నాయి. వీటిలో ప్రతిరోజూ కొన్ని అనారోగ్యం పాలవుతాయి. ఇవి అనారోగ్యానికి గురైతే వాటిని పంగులూరులోని పశు వైద్యశాలకు తీసుకురావాల్సిందే. అయితే ఇక్కడ హాస్పటల్‌లో వాటికి చికిత్స చేయటానికి డాక్టర్ లేక పశు పోషకులు ఆరునెలలుగా ఇబ్బంది

పంగులూరులోని పశువైద్యశాల

పడుతున్నారు. ఇక్కడ పనిచేసే డాక్టర్ అశోక్‌ను గత జూలై మూడో తేదీన మార్టూరు మండలంలోని ద్రోణాదుల హాస్పటల్‌కు బదిలీ చేశారు. ఇక్కడకు మండలంలోని రామకూరు గ్రామంలోని హాస్పటల్‌లో పనిచేసే మల్లెంపూడి మురళీకృష్ణను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన వారంలో రెండు రోజులు ఇక్కడకు వస్తుంటారు. అయితే మండల కేంద్రం అయి ఉండి, ఏడు గ్రామాల పశువులకు వైద్యం జరగాల్సిన ఈ హాస్పటల్‌కు రెగ్యులర్ డాక్టర్ లేకుండా ఇన్‌ఛార్జ్ డాక్టర్‌ను నియమించటం పట్ల అటు పశు పోషకులు, ఇటు రైతాంగం ఆందోళన చెందుతున్నారు. వైద్యులు సకాలంలో అందుబాటులో లేకపోవటం, వచ్చిన జబ్బేమిటో తెలియకపోవటం, ఎవరు వస్తే వారిచేత వైద్యం చేయించడం వలన పది రోజుల క్రితం పంగులూరు గ్రామానికి చెందిన మారాబత్తిన శ్రీనివాసరావుకు చెందిన 80 వేల రూపాయల విలువచేసే ఎద్దు చనిపోయింది. రెండు మూడు దూడలు, గేదెలు కూడా చనిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు పట్టినట్లు లేదు. పైగా ఇన్‌ఛార్జి డాక్టర్ కూడా సకాలంలో హాస్పటల్‌కు రావడం లేదనీ, హాస్పటల్‌కు వస్తే పట్టించుకునేవారు ఉండరని గ్రామస్తులు చెబుతున్నారు. హాస్పటల్లో మందులు కూడా సక్రమంగా ఇవ్వరని అంటున్నారు. పంగులూరుతో పాటు చందలూరు పశు వైద్యశాలకు కూడా రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం వలన అక్కడ కూడా పశు పోషకులు ఇబ్బంది పడుతున్నారని చెబుతున్నారు. ఏది ఏమైనా వెంటనే అధికారులు స్పందించి పంగులూరు, చందలూరు పశు వైద్యశాలలకు రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని, పశు పోషకుల ఇబ్బందులను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

కారును ఢీకొన్న గ్రానైట్ లారీ

- బోల్తా పడిన కారుపై పడ్డ రాళ్లు
- ఒకరు మృతి.. ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కారులో మృతి చెందిన వ్యక్తి

బోల్తా పడ్డ గ్రానైట్ లారీ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని రన్‌వేపై శనివారం రాత్రి గ్రానైట్ రాళ్లతో వెళుతున్న లారీ కారును ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. ఇద్దరికి గాయాలయ్యాయి. చీమకుర్తి నుంచి నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టుకు టిప్పర్ లారీలో గ్రానైట్ బండలతో లారీ వెళుతోంది. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా లారీ రన్‌వే వద్దకు వచ్చేసరికి అక్కడ ఉన్న బండరాళ్లను ఢీకొట్టి.. అనంతరం గూడూరు నుంచి నిజామాబాద్ వెళుతున్న కారును ముందు నుంచి ఢీకొట్టింది. దీంతో కారు బోల్తా పడింది. లారీ కూడా బోల్తా పడి గ్రానైట్ రాళ్లు కారుపై పడటంతో కారులో ఉన్న ముగ్గురిలో ఒకరైన హఫీద్(40) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరినీ జాతీయ రహదారి అంబులెన్స్‌లో ఒంగోలు తరలించారు. ఘటనాస్థలాన్ని సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ ఫిరోజా ఫాతిమా పరిశీలించారు.

ఇండో-నేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్‌కు ప్రకాశం క్రీడాకారుడు

ప్రజాశక్తి-చీమకుర్తి: ఇండో-నేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్‌కు ప్రకాశం క్రీడాకారుడు బిట్ర వెంకట సుబ్బయ్య ఎంపికయ్యాడు. ఈ నెల 8,9,10 తేదీలలో జమ్మూ కాశ్మీర్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో అద్భుతమైన క్రీడ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఈ నెల 30 నుంచి జనవరి 1వ తేదీ వరకు నేపాల్‌లోని పోక్రాలో భారత్-నేపాల్ మధ్య జరిగే వన్డే సిరీస్‌లో చోటు దక్కించుకున్నాడు. జాతీయ జట్టుకు ఎంపికైన బిట్రా వెంకటసుబ్బయ్యను ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్‌డి ప్రసాద్, చీమకుర్తి తహశీల్దారు పిన్నిక మధుసూదనరావు, జిల్లా సెక్రెటరీ రవి, గెలాక్సీ స్పోర్ట్స్ హాకీ అకాడమీ కోచ్ వెంకట్ తదితరులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న తహశీల్దారు పిన్నిక మధుసూదనరావు

పద్య పోటీలు సృజనాత్మకతను వెలికితీస్తాయి

ప్రజాశక్తి-సంతమాగులూరు

శతక పద్య పోటీలు అనేవి పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని, అంతేగాక వారిలో పఠనా శక్తిని అభివద్ధి చేస్తాయని మండల అభివద్ధి అధికారి ఎం సాంబశివరావు తెలిపారు. శనివారం సంతమాగులూరులోని కాలనీ ప్రాథమిక పాఠశాలలో, మండల స్థాయిలో నో బ్యాగ్ డే సందర్భంగా జరిగిన శతక పద్య పోటీల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి గురిజేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి హమా కు, రెండో బహుమతి నెహ్రూ నగర్ కాలనీకి చెందిన తిరువీధుల కావ్యకు, కాలనీ పాఠశాల విద్యార్థి మహమ్మద్ షాహిద్‌కు, మూడో బహుమతి పి మణికంఠ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు ముస్తఫా, ఇందిరా, పసుపులేటి శ్రీనివాసరావు, బాలి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు మిగులు భూములు ఇవ్వాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

భూమినే నమ్ముకొని ఆరుగాలం కష్టపడుతూ బతుకులు ఈడ్చుతున్న వ్యవసాయ కార్మికులకు మిగులు భూములు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి జల్ది భాగ్య శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం బాపట్ల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో భూసాధన రాష్ట్ర సదస్సు జరగనుందని, ఈ సదస్సుకు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కె రాజు హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడి బత్తుల అశోక్ పాల్గొన్నారు.

దాసరి బాబూరావుకు మోపిదేవి నివాళి

ప్రజాశక్తి-రేపల్లె: రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని దివంగత పరిపూర్ణయ్య పాఠశాల కరస్పాండెంట్ దాసరి బాబురావు ఈ నెల 7వ తేదీన మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు వెంకటరమణారావు శనివారం బాబురావు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగానికి ఆయన సేవలను రాజ్యసభ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణ మూర్తి, వైసీపీ నాయకులు కొమ్మూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, షేక్ జమీర్, బాబూరావు కుమారులు దాసరి శివప్రసాద్, దాసరి రామకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీలో టిడిపి నేత నరేంద్ర చేరిక

ప్రజాశక్తి-పంగులూరు: అలవలపాడు గ్రామ టిడిపి నాయకుడు, కొప్పెరపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు, గొట్టిపాటి నరేంద్ర శనివారం సాయంత్రం వైసీపీలో చేరారు. వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, బాచిన కృష్ణ చైతన్య ఆయనకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నరేంద్రతో పాటు మరో 50 కుటుంబాలు వైసీపీలో చేరాయి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం అలవలపాడు గ్రామంలో వారం రోజుల నుంచి జరుగుతోంది. చివరి రోజు అయిన శనివారం కృష్ణ చైతన్య అలవలపాడు గ్రామంలోకి చేరగానే, టిడిపిలోని కార్యకర్తలు వైసీపీలో చేరారు. అనంతరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్, ఎర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకట సుబ్బారావు, గ్రామ సర్పంచ్ నజిరున్ జకరయ్య, ఎంపిటిసి నన్నేసా, వైసిపి నాయకులు నల్లమల అజిల్, వెంకటరామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ భువనేశ్వరి, వివిధ గ్రామాల సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గొట్టిపాటి నరేంద్రను వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాచిన కృష్ణ చైతన్య

19,20 తేదీల్లో బాలల కమిషన్ పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం, డాక్టర్ జె రాజేంద్ర ప్రసాద్, టి ఆదిలక్ష్మి, బి పద్మావతి ఈ నెల 19, 20 తేదీల్లో ప్రకాశం జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటన వివరాలను కమిషన్ కార్యదర్శి టివి శ్రీనివాస్.. కలెక్టర్, ఎస్‌పిలతో పాటు ఇతర శాఖల అధికారులకు తెలియజేశారు. మంగళగిరి కమిషన్ కార్యాలయం నుంచి సోమవారం ఉదయం జిల్లాకు చేరుకోనున్న కమిషన్ సభ్యులు కలెక్టర్, ఎస్పీలతో బాలల హక్కులు, వారి సంక్షేమంపై అధికారులు చేపట్టిన, చేపట్టబోతున్న అంశాలపై భేటీ కానున్నారు. అనంతరం సంతనూతలపాడు గ్రామాన్ని సందర్శించి అక్కడి గ్రామ స్థాయి బాల్య వివాహాల నిర్మూలన చర్యలలో ఆయా కమిటీలపై సమీక్ష జరపనున్నారు. రాత్రికి ఇక్కడే బస చేయనున్నారు. ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించనున్నారు. సమయానుకూలంగా వివిధ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, కెజిబివి పాఠశాలలను ఆకస్మిక సందర్శనలు చేసే అవకాశం ఉంది. పర్యటన అనంతరం మంగళగిరి కమిషన్ కార్యాలయానికి తిరుగు పయనం కానున్నట్టు కమిషన్ కార్యదర్శి వెల్లడించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన అమరా సుబ్బారావు (బొమ్మన) జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుచున్న రోజ్ స్టడీ సర్కిల్ ట్యూషన్ 60 మంది విద్యార్థులకు రూ.5,940 విలువచేసే లెక్కల స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ సహకరించడం అభినందనీయమని స్టడీ సర్కిల్ ప్రిన్సిపాల్ టి శామ్యూల్ అభినందించారు. బాగా చదివి మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.

పాఠశాలలో ఫోటో ప్రదర్శన ఏర్పాటు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు టిఎం రావు ఉన్నత పాఠశాలలో శనివారం ప్రకృతి అందాలు, రహస్యాలు, సోయగాలతో కూడిన పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. పర్యావరణ హితులు టిఎన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పుస్తక ప్రదర్శన విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని పాఠశాల హెచ్ఎం రామకోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి మల్లికార్జున రావు, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

కౌలు రైతు సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-చెరుకుపల్లి: సత్తెనపల్లిలో ఆదివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కౌలు రైతు సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తి భాస్కరరావు కోరారు. శనివారం స్థానిక గుళ్లపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కరరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరగనున్న మహాసభను విజయవంతం చేయాలన్నారు. జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి చందోలు ప్రసాద్, రేపల్లె పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, గోపరాజు ఉదయ కృష్ణ, శ్రీనివాసరావు, తాతాపోలేరయ్య, నాగేశ్వరరావు హనుమంతరావు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి మాతృ వియోగం

ప్రజాశక్తి-ముండ్లమూరు

మందలపు వెంకటసుబ్బమ్మ

ముండ్లమూరు మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావు తల్లి మందలపు వెంకటసుబ్బమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె గతంలో శంకరాపురం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పమిడి రమేష్, దర్శి, ముండ్లమూరు మండలాల టిడిపి అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వర్లు, కురపాటి శ్రీను, శంకరాపురం గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణ స్వామి సిపిఎం నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, బోధపాటి హనుమంతరావు, వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి-మేదరమెట్ల

శనివారం మండలంలోని అనమలమూరు గ్రామంలో శాశ్వత భూహక్కు భూ రక్షా పథకం కింద భూమి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య పాల్గొని పుస్తకాలను పంపిణీ చేసి, ఆయన మాట్లాడారు.

నక్కా ఆనందబాబు హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి-వేమూరు

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శనివారం తలపెట్టిన 'ఛలో మాచర్ల' కార్యక్రమానికి హాజరు కాకుండా మాజీ మంత్రి నక్కా ఆనందబాబును ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. గుంటూరు వసంతరాయపురంలోని ఆయన స్వగృహంలో నుంచి బయటకు వెళ్లకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ నెల 16న మాచర్లలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని వారిపై వైసీపీ కార్యకర్తలు చేసిన దాడిని నిరసిస్తూ శనివారం వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతూ 'ఛలో మాచర్ల' కార్యక్రమం నిర్వహించాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా హౌస్ అరెస్ట్ చేయటాన్ని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తీవ్రంగా ఖండిస్తున్నామని అక్కడికి వచ్చిన మీడియాతో అన్నారు. అరెస్టులు, బెదిరింపులతో వైసీపీ పరిపాలన చేస్తోందని, ఇది ఎంతోకాలం సాగదని హెచ్చరించారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని చింతపల్లిపాడు అంబేద్కర్ నగర్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహావిష్కరణ ఆదివారం జరుగుతుందని విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బత్తుల జాన్ నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, ఎంపి న్ సురేష్, శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అరుణ్‌రావు, కత్తి పద్మారావు, రావి రామనాథం బాబు, ఇంకా రాష్ట్ర నాయకులు, అధికారులు ముఖ్య, విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కనుక మండల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మణికేశ్వరం వద్ద నదిలో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

గుండ్లకమ్మ నదిలో చేప పిల్లల విడుదల

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో గుండ్లకమ్మ మీనోత్సవం, మిషన్ ఫింగర్ లింగ్స్-2022-23 పథకం ద్వారా చేప పిల్లల విడుదల కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య హాజరయ్యారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. అనంతరం చేప పిల్లలను చెరువులో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు ఉన్నారు.

స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో అద్దంకి నియోజకవర్గంలోని సింగరకొండ దగ్గర ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా స్థాపించబడుతున్న 'స్కిల్ హబ్' ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎవి ప్రసాద్ తెలిపారు. కోర్సుల వివరాలు: 1) డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, 2) బిజినెస్ కరస్పాండెంట్, బిజినెస్ ఫెసిలిటేటర్, అర్హత: పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అద్దంకి నియోజకవర్గ నైపుణ్యాభివృద్ధి అధికారి సిహెచ్ రవికిరణ్ తెలిపారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఉచిత బస్సు పాస్ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి 100 శాతం ఉద్యోగం కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు సర్టిఫికెట్ కూడా ఇస్తారన్నారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమని తెలిపారు. శిక్షణ సమయంలో ప్రతి విద్యార్థికీ లాప్‌టాప్ ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాచ్ పరిమితి 30 మంది మాత్రమేనని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు తన సెల్ 8978886348 నెంబరులో సంప్రదించాలని రవికిరణ్ కోరారు.

ఉత్సాహంగా జాతీయ పెన్షనర్స్ డే

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ పెన్షనర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ అంకిరెడ్డి సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఫాదర్ ఆఫ్ పెన్షనర్స్ డే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో అంకిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సుబ్బారావు డిఎస్ నకరా 1980లో వేసిన కేసులో 1982 డిసెంబర్ 17న చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ నేతృత్వంలో పెన్షనర్లకు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును వివరించారు. అప్పటి నుంచి డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్స్ డేగా పెన్షన్‌దారులందరూ జరుపుకుంటున్నారని అన్నారు. ఇటువంటి తీర్పు ఇచ్చిన వైవి చంద్రచూడ్ కీర్తిని కొనియాడారు. సహాధ్యక్షులు ఎం రామకృష్ణ మాట్లాడుతూ డిఎస్ జీవిత విశేషాలను వివరించారు. సంఘ గౌరవాధ్యక్షులు వి పున్నయ్య మాట్లాడుతూ ఆ తీర్పు తరువాత పెన్షన్‌ను హక్కుగా ప్రభుత్వాలు గుర్తించాయని తెలిపారు.

చెరుకుపల్లి: పెన్షనర్స్ సంఘ దినోత్సవాన్ని శనివారం చెరుకుపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహాశీల్దారు కార్యాలయం వద్ద ఉన్న పెన్షనర్ల భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మండల పెన్షనర్ల సంఘం నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పెన్షనర్ల ఆద్యుడు స్వర్గీయ ధరమ్ సరూప్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్వర్గీయ ధరమ్ సరూపు నకారా కృషి ఫలితంగానే నేడు ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ అందుతోందని, ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని పలువురు వక్తలు కొనియాడారు.

సంఘ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అంకిరెడ్డి

చెరుకుపల్లిలో పెన్షనర్ల ఆద్యుడు ధరమ్ సరూప్ నకారా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సంఘ నాయకులు

అనంతరం 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు ఏ ఆంజనేయులు, కార్యదర్శి యు శ్రీరామమూర్తి, కోశాధికారి టి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బి శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ సిహెచ్ బీమాబాయి, ఎస్బిఐ, యూబీఐ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇంకొల్లులో సమావేశం జరిగింది. సమావేశానికి సంఘం అధ్యక్షులు వై కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధికారి తూమాటి ఆంజనేయులు కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు. సమావేశానికి భారతీయ స్టేట్ బ్యాంక్ ఇంకొల్లు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ తేజస్విరెడ్డి, టౌన్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ వంకాయలపాటి శ్రీనివాసరావు, తిమ్మసముద్రం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్‌బాబు హాజరై పెన్షనర్ల సదుపాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ సభ్యులను సంఘం పక్షాన సత్కరించారు. తొలుత మృతి చెందిన పెన్షనర్లకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పివి సుబ్బారావు, నార్నె తాతయ్య, ఆవుల హనుమంతరావు, చెల్లి జక్రయ్య, గోరంట్ల హరిబాబు, గోపాలరావు, పోతిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. శనివారం మార్టూరు విశ్రాంత

ఇంకొల్లులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కరి కమలేశ్వరరావు

ఉద్యోగుల సంఘ భవనంలో ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం మార్టూరు యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ కమాలుద్దీన్, ఎంఎస్ చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్‌డే కార్యక్రమానికి మార్టూరు ఉపఖజానా అధికారి దేవరకొండ నీలిమ ప్రసన్నలతతో కలిసి సుజ్ఞానమ్మ పాల్గొన్నారు. గతంలో లాగా ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని, పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘ కార్యాలయానికి లాప్‌టాప్, ప్రింటర్ బహూకరించిన ఉపాధ్యక్షులు గొట్టిపాటి వీరయ్యతో పాటు మరో 18 మంది విశ్రాంత ఉద్యోగులను సన్మానించించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రసాద్ విశ్రాంత మేనేజర్ నాగలక్ష్మి, పుట్ట సామ్రాజ్యం, యూనియన్ నాయకులు పావులూరి శివరామ కోటేశ్వరరావు, దొడ్డా బ్రహ్మానందం, పూర మస్తానయ్య, కోశాధికారి కరణం లక్ష్మయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మార్టూరులో వీరయ్యను సన్మానిస్తున్న దృశ్యం

వృద్ధులను గౌరవించడం అందరి బాధ్యత

ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-చీరాల

సమాజంలో వృద్ధులందరినీ ప్రతి ఒక్కరూ గౌరవించాలని, అది అందరి బాధ్యత అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని స్థానిక ఎస్‌జె రంగనాయకులు బాపనమ్మ కళ్యాణ మండపంలో పెన్షనర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లయన్ బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, చీరాల డిఎస్పి శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక రంగాలలో

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావును సన్మానిస్తున్న పెన్షనర్లు

ఉద్యోగాలు నిర్వహించి ఎంతోమందికి సర్వీసు చేసి రిటైర్డ్ అయ్యి పెన్షన్ మీద ఆధారపడుతూ బతుకుతున్న ఉద్యోగులందరికీ అన్ని విషయాల్లో అండగా ఉంటామని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సంఘ సభ్యులను పదిమందిని ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘ సభ్యులు కెఎస్ లక్ష్మణరావును, చీరాల డిఎస్పి శ్రీకాంత్‌లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ కె భాగ్యలక్ష్మి, సంఘం రాష్ట్ర కార్యదర్శి వైవి నరసింహారావు, బాపట్ల జిల్లా సంఘ చైర్మన్ ఏకాంబేశ్వర బాబు, సంఘ కార్యదర్శి శివప్రసాద్, దామర్ల బాపయ్య, ఎంవి రామారావు, గుత్తి శివకుమార్, బాలకృష్ణ, సిద్దయ్య, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మా భూములపై హక్కులు కల్పించండి

తహశీల్దార్‌కు మొరపెట్టుకొన్న పందిళ్లపల్లి రైతులు

ప్రజాశక్తి-వేటపాలెం

నలభై ఏళ్ల నుంచి రేయనక పగలనక కష్టపడి పొలాలను సాగు చేసుకొంటున్నాము. కష్టార్జితంతో కొనుక్కున్న పొలాలను చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేయించుకొన్నాము. రీసర్వే జరిపి అసైన్‌మెంట్ భూములు అని నోటీసులు ఇచ్చారు. మాకు న్యాయం చేయండి అంటూ శనివారం వేటపాలెం మండల తహశీల్దార్ కె సంధ్యశ్రీకి మండల పరిధిలోని పందిళ్లపల్లికి చెందిన 30 మంది రైతులు మొరపెట్టుకొన్నారు. న్యాయబద్ధంగా కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములను అసైన్‌మెంట్ భూములు అంటే ఇప్పుడు తమ గతి ఏమి కావాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. రైతులు సమర్పించిన హక్కు పత్రాలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.

తహశీల్దార్ సంధ్యశ్రీకి తమ గోడు వెళ్లబోసుకుంటున్న రైతులు

అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి : ఎమ్మెల్యే

బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

అందరూ కలిసి పనిచేస్తేనే మండలం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు అన్నారు. శనివారంఎమ్మెల్యే టిజెఆర్ సుదాకర్ బాబు, ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి ఇరుగ్రూపులు ఒక్కటై ముప్పాళ్ళలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో వైకుంఠ వీరాంజనేయులు జెట్టి శ్రీను ఆద్వర్యంలో నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలో రెండుగ్రూపులుగా కొనసాగారు. కార్యక్రమాలు కూడ పోటాపోటీగా ఎవరుకు వారే కార్యక్రమాలు నిర్వహించారు. కానీ గడపగడపకూ కార్యక్రమాన్ని అందరూ కలిసి నిర్వహించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మూడేళ్ళ కాలంలో చేసిన అభివద్ధి సంక్షేమపథకాలు వివరిస్తూ రానున్న కాలంలో జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అనంతరం ముప్పాళ్ల, మద్దిరాల గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సంక్షేమపథకాలు అందరికి అందుతున్నాయా లేదా అని సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. తొలుత హెల్త్ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, జడ్‌పిటిసి యాదల రత్నభారతి, ఎంపిటిసిలు వెంకట్రావు, మున్నంగి రమ్య, పొద పవన్, సర్పంచి వైకుంఠ పద్మశ్రీ, వైసిపి నాయకులు నలమలపు కష్ణారెడ్డి, యాదల అశోక్, పి శ్రీమన్నారాయణ, కె విజయకుమార్, కె సుదాకర్, మద్దిసాని నాగేశ్వరావు, మాదాసు రాంబాబు, కె వి సురేష్ ,ఘట్టమనేని అశోక్ ,కందుల డానియల్ ప్రసన్న కంచర్ల సుదాకర్ ,పొట్టేటి అశోక్ ,బాలకష్ణ పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం : బూచేపల్లి



పాస్టర్లకు దుస్తులుపంపిణీ చేస్తున్న జడ్‌పి చైర్‌పర్సన్

ప్రజాశక్తి-దరిశి

పాస్టర్లు క్రీస్తు బోధనలు చేసి అందరికి ఆదర్శం గా నిలు స్తున్నారని జిలా ్లపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. శనివారం స్థానిక పొదిలి రోడ్‌లోని శ్రీకారం ఫంక్షన్ హాల్ (శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం మండపం) నందు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గంలోని 800 మంది పాస్టర్ల దంపతులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ క్రీస్తు యొక్క బోధనలు మంచిని సూచిస్తాయని, అందరూ పాస్టలు మంచి బోధనలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం పాస్టర్లు బూచేపల్లి వెంకాయమ్మను ఘనంగా సన్మానించారు. అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఇత్తడి దేవదానం, పోశం మధుసూధనరెడ్డి, కోటా రామిరెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు ఎస్ఎం బాష, కురిచేడు జడ్‌పిటిసి నుసుం నాగిరెడ్డి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, వైసిపి నాయకులు చంద్రగిరి గురవారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గంలోని పాస్టర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పివి శేషయ్య

రియల్టర్లపై చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా లేఅవుట్‌లు వేసి ప్రజలను మోసగించే రియల్టర్లపై తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య తహశీల్దార్ వి పుల్లారావును కలిసి వినతిపత్రం అందజేశారు. నిబంధనలు పాటించని కారణంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడడమే కాకుండా ప్రజల సొమ్మును కొల్లగొడు తున్నారని అన్నారు. అధికారులు, పాలకులు చొరవచూపి రియల్టర్లు నిబంధనలు పాటించేలా, ప్రజలు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

నేడు దళిత వ్యతిరేక విధానాలపై సదస్సు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్ దళిత అణచివేత విధానాలకు వ్యతిరేకంగా నేడు విజయవాడలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. మూడేళ్ల జగన్ పాలనలో దళిత గిరిజనుల సంక్షేమానికి అభివద్ధికి, ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దళిత గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుందన్నారు. దళిత గిరిజనులు కోల్పోయిన సంక్షేమం, హక్కులు రక్షణ, విద్యా వసతుల కోసం నేడు విజయవాడ జింఖానా పక్కన కందుకూరి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జరిగే సదస్సుకు దళిత గిరిజనులు హాజరుకావాలని నీలం నాగేంద్రం పిలుపునిచ్చారు.

స్థాయి మరిచిపోయి మాట్లాడుతున్నారు : టిడిపి

ప్రజాశక్తి-పొదిలి

మండల వైసిపి కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డికి టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిని విమర్శించే స్థాయిలేదని టిడిపి నాయకులు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాయలంలో విలేకరులతో మాట్లాడుతూ దుగ్గెంపూడి స్థాయి మరిచిపోయి మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎస్సీ కేసులో ఇరుక్కుంటే మా నాయకుడు కాళ్లు పట్టుకుంటే విడిపించారని విషయం గుర్తుందా అని ప్రశ్నించారు. వ్యక్తి గత దూషణలకు దిగడం మంచిపద్ధతి కాదని హితవుపలికారు. రాష్ట్రంలో వైకాపా అరాచక పాలన నడుస్తోందని పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్ అన్నారు. తాము తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరి జోలికి వెళ్లలేదని జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. వైకాపా నాయకులు బీసీలను టార్గెట్ చేస్తున్నారని మండలంలో ఇన్ని ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ గురైతే ఏ ఒక్క కట్టడాలైనా కూల్చారా అని ప్రశ్నించారు. విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రం ఆక్రమించుకునే కర్మ నాకు పట్టలేదని అవసరమైతే ఎక్కడ ప్రమాణం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరావు అన్నారు. కూల్చివేతకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రావణ కాష్టంలా చేస్తున్న వైసిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - సంతనూతలపాడు రూరల్

రాష్ట్రాన్ని రావణ కాష్టంలా వైసిపి రౌడీ మూకలు చేస్తున్నాయని టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు తీవ్రస్థాయిలో ద్వజ మెత్తారు. స్థానిక టిడిపి కార్యాల యంలో శనివారం జరిగిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్లలో టిడిపి కార్యకర్తలపై పార్టీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటిపై, టిడిపి కార్యాలయంపై నిప్పు పెట్టి గందరగోళం సష్టించారని ఆయన తెలిపారు .బాపట్ల పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సైకోను గెలిపించుకుంటే రాష్ట్రం పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంత జరుగు తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన అరాచకపాలనను ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన అన్నారు. సమావేశంలో టిఎన్‌టియూసి బాపట్ల పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ పి నారాయణస్వామి చౌదరి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఎన్ మాధవిలత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ మక్బుల్ టిఎన్‌టియుసి నాయకులు మందాటి వెంకటేశ్వర్లు, చెరుకూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేను ఎవరి కాళ్లూ పట్టుకోలేదు

వైసిపి మండల కన్వీనర్ దుగ్గంపూడి శ్రీనివాస రెడ్డి

ప్రజాశక్తి - పొదిలి

టిడిపి అధికారంలో ఉన్నప్పుడు తాను ఎవరి కాళ్లూ పట్టుకోలేదని ఎవరినీ బతిమీలాడే పరిస్థితి తనకు లేదని వైసిపి మండల కన్వీనర్ దుగ్గంపూడి శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు ఎవరి స్థాయి వాళ్ల గుర్తుంచుకొని మాట్లాడాలని, విమర్శలు చేసే ముందు ఆ వ్యక్తుల గురించి తెలుసుకోవాలని చేతకాని వ్యవస్థలో మీరు ఉన్నారు మేము కాదని తెలుగుదేశం నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు మొత్తం అండగా ఉంటామని, లేనిపోని మాటలు చెప్పి కులాల మధ్య చిచ్చు పెట్టొద్దన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరిబాబూరావు

వధూవరులకు ప్రముఖుల ఆశీర్వాదం

ప్రజాశక్తి-కనిగిరి

మండలంలోని చాకిరాలకుచెందని పిల్లివెంకటేశ్వర రెడ్డి సీతాల పెద్దకుమారుడు నిరంజన్ రెడ్డి-అనూహ్యల వివాహం పట్టణంలోని పవిత్ర కన్వెన్షన్ నందు ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు, వివిధ మండలాల ఎంపిపిలు, జడ్‌పిటిసిలు బంధు మిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్య క్రమంలో మాజీ మంత్రి, మాజీ జడ్‌పి ఛైర్మన్ ముక్కు కాశిరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రామధుసూధన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కదిరిబాబూరావు, కనిగిరి నగర పంచాయతీ చైర్మన్ గఫూర్ ఆరు మండలాల వివిధపార్టీల నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

మండల మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు మహాసభలకు ముస్తాబైన కనిగిరి

ప్రజాశక్తి-కనిగిరి

సిఐటియు కనిగిరి మండల మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి కేశవరావు కోరారు. కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం సిఐటియు కనిగిరి మండల 9వ మహాసభలను నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగుల, కార్మికుల, కర్షకుల, ప్రజల సమస్యల పరిష్కారానికి సిఐటియు విశేష కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాబోవు కాలంలో సమస్యల పరిష్కారానికి చేయవలసిన పోరాటాలపై ఈ మహాసభ వేదిక కానుందని తెలిపారు. మహాసభ సందర్భంగా కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధులను ఎర్రతోరణాలతో సుందరంగా అలంకరించారు.

సమాజ సేవలో ప్రముఖ పాత్ర పోషించాలి

ప్రజాశక్తి - మద్దిపాడు

పెన్షన్ దారులు సమాజసేవలో ప్రముఖ పాత్ర పోషించాలని స్థానిక తహశీల్దార్ జె. లక్ష్మి నారాయణ పిలుపు నిచ్చారు. స్థానిక నటరాజ కళాకేంద్రంలో శనివారం పెన్షనర్స్‌డే సంఘ అధ్యక్షుడు యలమంద అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. కార్యదర్శి ఎన్ సత్యనారాయణ ఏడాదిలో సంఘం నిర్వహించిన కార్యక్రమాలు వినిపించారు. అనంతరం 75సంత్సరాలు నిండిన పెన్షనర్లను జి నరసింహారావు నాగేశ్వరావులు శాలువాతో సన్మానం చేసి మెమంటోలు అందచేశారు. కార్యక్రమంలో కనపర్తి సుబ్బారావు కాకుమాను సుబ్బారావు షరీఫ్ బి. అంకిరెడ్డి పి. చెంచయ్య జి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వదువును ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

సర్పంచి పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని గొల్లపల్లి మాజీ గ్రామ సర్పంచి యక్కంటి రామిరెడ్డి కుమార్తె ప్రస్తుత సర్పంచి శ్రావణి వివాహ వేడుకకు మార్కాపురం శాసనసభ్యుడు కుందురు నాగార్జునరెడ్డి దంపతులు హాజరై పెళ్లి కుమార్తెను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు కంభం మాజీ శాసనసభ్యుడు ఉడుముల శ్రీనివా సులురెడ్డి, ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, రామమ సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి వెన్నా ఇందిరా హనుమారెడ్డి, మాజీ జడ్‌పిటిసి రావి బాషాపతిరెడ్డి, మాజీ ఎంపిపి గాయం శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షంషీర్ అలీబేగ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్.అక్బర్‌ఆలీ,తర్లపాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు డి.పెద్దమస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -శింగరాయకొండ

స్వాంతన సేవా సమితి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శింగరాయకొండలోని సాయిబాబా దేవాలయంలో శ్రీరామరాజు ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు జన్మదినం సందర్భంగా పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు, అధ్యక్షుడు జయకుమార్ పాల్గొన్నారు.

మండల సమావేశం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సమావేశం ఎంపిపి పోరెడ్డి అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. అనంతరం వాటిపై జరుగుతున్న రివ్యూ సందర్భంగా జడ్‌పిటిసి సభ్యుడు నారు బాపన్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో సచివాలయం, ఆర్‌బికే, హెల్త్ సెంటర్ భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తాగునీరందించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకం కింద రూ.14.65 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, రాష్ట్ర బీసీ ఆర్య కాపు కార్పొరేషన్ డైరెక్టర్ నవ్వని వెంకమ్మ, ఎంపిడిఒ తోట చందన, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రతాపరెడ్డి, హౌసింగ్ ఎఇ చందు, ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ప్రజలకు తీరని నష్టం

మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి

ప్రజాశక్తి-మార్టూరు

వైసిపి పాలనతో ప్రజలకు తీరని నష్టం జరుగుతోందని, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక మున్సిపాలిటీలోని 15వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుల రామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. వైసిపి పాలనలో ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి రాష్ట్ర నాయకుడు డి.మస్తానయ్య, టిడిపి నాయకులు సయ్యద్ గఫార్, పిహెచ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పేస్‌లో జిజిబిఎస్‌పై సెమినార్

ప్రజాశక్తి-ఒంగులూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిజిబిఎస్ (గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్ ఫర్నేస్ స్లాగ్) ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం కళాశాలలో జిజిబిఎస్ ఫర్ స్ట్రాంగ్ డ్యూరేబుల్ కాంక్రీట్ కన్‌స్ట్రక్షన్ అంశంపై సెమినార్ జరిగింది. జెఎస్ డబ్ల్యూ సిమెంట్ లిమిటెడ్ రాష్ట్ర సేల్స్ మేనేజర్ కె రాఘవ హరినారాయణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పలు అంశాలపై ప్రసంగించిన హరి నారాయణ విద్యార్థులు లేవనెత్తిన పలు అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ ఆర్ వీరాంజనేయులు, సివిల్ విభాగాధిపతి గోపు గణేష్ నాయుడు, విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-చీమకుర్తి

జిల్లాస్థాయిలో జరిగే బేస్‌బాల్ స్కూలు గేమ్స్ జట్టులో బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అండర్14 బాలుర నుంచి పవన్, లీలాకృష్ణ, పి కవితలను ప్రధానోపాధ్యాయుడు టిఎల్‌కాంతారావు, సర్పంచి, ఉపాధ్యాయులు అభినందించారు.

హెల్మెట్ ధరించడం తప్పనిసరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని యర్రగొండపాలెం ఎస్ఐ జి కోటయ్య తెలిపారు. శనివారం ఆయన యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, బండి కాగితాలను పరిశీలించారు. హెల్మెట్ ధరించని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి కోటయ్య మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండలో తాగునీటికి ఇక్కట్లు

రామతీర్థం జలాశయం నుంచి ఆగిన తాగునీరు

బిల్లులు చెల్లించలేదని ఆపిన వైనం

తాగునీటికి అవస్థలు పడుతున్న జనం

మంచి నీటి సంపు ఇదే

ప్రజాశక్తి -శింగరాయకొండ

బిల్లులు చెల్లించలేదని రామతీర్థం జలాశయం నుంచి శింగరాకొండకు రావాల్సిన తాగునీరు గత పదిరోజులుగా ఆగింది. తాగునీరు లేక ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో శాసనసభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి రామతీర్థం జలాశయం నుంచి శింగరాయకొండకు తాగునీరు తీసుకువచ్చారు. రోజు మార్చి రోజు మంచినీరు ఇస్తూ వస్తున్నారు. అయితే గత పది రోజుల నుంచి ఆ తాగునీరు శింగరాయకొండ ప్రజలకు కరువయ్యాయి. గ్రామపంచాయతీల్లో కాంట్రాక్ట్ పనులు డబ్బులు చెల్లించలేదని తాగునీటి సరఫరా నిలిపివేశారు. రామతీర్థం నుంచి శింగరాయకొండకు, మూలగుంటపాడుకు, కను మళ్ల పాత సింగరాయకొండ, సోమరాజు పల్లి గ్రామాలకు మంచినీళ్ల సరఫరా అవుతుంటాయి. అయితే శింగరాయకొండ గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు ప్రత్యేక అధికారుల పాలనలో రూ.4,80,000 లు కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సి ఉంది. నూతన పాలక మండలి ఏర్పడిన తర్వాత పంచాయతీ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారింది. దీంతో కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ కాంట్రాక్టర్ ఈనెల తొమ్మిదో తేదీన ఎవరికి ముందస్తు సమాచారం చెప్పకుండా రామతీర్థం నుంచి వచ్చు తాగునీటి సరఫరాను నిలిపి వేయడం జరిగింది. శింగరాయకొండలో ఓ పక్క వర్షాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తాగునీరు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఉన్న మన్నేరు నుంచి అరకొర నీరు వస్తున్నా అవి పూర్తిస్థాయిలో చాలని పరిస్థితి. రాళ్లపాడు ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ఆ నీరు కూడా ఎర్రగా ఉండటం వలన తాగలేని పరిస్థితిలో ఉన్నాయి. శాసనసభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాత్రం తాగునీటి విషయంపై ఉన్నతాధికారులతో చర్చించడం జరిగింది. కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు కాంట్రాక్టర్‌పై చర్యలపై గ్రామీణ నీటి సరఫరా అధికారులతో చర్చించినట్లు తెలుస్తుంది.ఇంతమంది ఇన్ని రకాలుగా అధికారులతో మాట్లాడుతున్నప్పటికీ. కాంట్రాక్టర్ తాగునీటి సరఫరాను నిలుపుదల చేసి ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాగునీటి కష్టాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

బిల్లులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-పిసిపల్లి

చినవరిమడుగు రోడ్డును పూర్తి చేయడానికి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసిన వారికి బిల్లులు చెల్లించాలని శాసనసభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని పెదవరిమడుగు, వేపగుంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెదవరిమడుగు గ్రామస్తులు ఆయనతో మాట్లాడుతూ పెదవరిమడుగులో విద్యుత్ స్తంభాల సమస్య ఉందని ఆయన దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్‌తోపాటు సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్యాల జపన్య, జడ్‌పిటిసి లక్ష్మీకాంతం ఒకేరెడ్డి, ఎంపిటిసిలు చెరుకూరి సతీష్, భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచులు మోతుకూరి నరేంద్ర, సర్పంచుల సంఘం నాయకులు కేలం సుదర్శనం, మండల యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, తోటేటి నాగేశ్వరరావు, జంపని రమణారెడ్డి, జంపని వెంకటేశ్వర్లు, గడ్డం గాంధీ, ప్రభుత్వ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పామూరు

శనివారం మండలంలోని బోడవాడ సచివాలయం నందు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ వారి సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కర్నూలు వారు ప్రకాశం, గుంటూరు జిల్లాలలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు స్థాపించి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు టి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆర్థికంగా బలపడటం, ఆర్థిక మోసాలకు గురికాకుండా చట్టపరమైన ఆర్థిక సంస్థలలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ జన్‌ధన్ అకౌంట్లు తీసుకోవాలని, ఎటిఎం కార్డు, క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డు, పాన్‌కార్డు, క్యూఆర్ కోడ్, గూగుల్‌పే, డిజిటల్ బ్యాంకింగ్ గురించి, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సురక్ష భీమా యోజన, జీవన్‌జ్యోతి భీమా యోజన,సైబర్ నేరాల గురించి ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోడవాడ సర్పంచ్ దాసరి మాలకొండయ్య, పంచాయితీ కార్యదర్శి షేక్ బీబీజాన్, డిజిటల్ అసిస్టెంట్ ఐ. స్వాతి, వెల్ఫేర్ అసిస్టెంట్ పి. సుప్రజ, డి. రత్తయ్య, పొదుపు గ్రూపు లీడర్లు, విఒఎలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

వరస తుపానులతో పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని గిద్దలూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతలపాలెం గ్రామంలో ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం విద్యుత్, నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు దూదేకుల సైదులు, చింతలపాలెం గ్రామనాయకులు సుల్తాన్ భాష, సందు రమేష్ టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

మొబైల్ వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పియస్‌యస్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ట్రాయ్ కాగ్ నెంబర్, నిఖిల్ కోయితార్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ట్రాయ్ వినియోగదారుల సంరక్షణ ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఫిర్యాదుల కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసి దన్నారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ సయ్యద్ మక్బూల్ హుస్సేన్, బిఎస్‌ఎన్‌ఎల్ అధికారి ఆంజనేయులు, ఎన్‌జిఒ మహబూబ్ బాషా, బీసీ నాయకులు పుల్లయ్య, స్వచ్ఛంద సేవకులు రత్నం పాల్గొన్నారు.

జాబితాలను సిద్ధం చేయండి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మాండూస్ తుఫాన్ ప్రభావం వల్ల పంట నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని తహశీల్దార్ కె శాంతి శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ హాలులో విఆర్‌ఒలు, వ్యవసాయాధికారులతో పంట నష్టంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిఆర్‌ఓ, వ్యవసాయ సహాయకుడు, గ్రామ సర్వేయర్లతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. వీరు ఆయా గ్రామాల్లో 2022 రబీలో పంట నష్టపోయిన రైతుల జాబితాను నమోదు చేయాలని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారిణి జక్కం మెర్సీ, ఎఇఒ ఆది గణేష్, అన్ని గ్రామ పంచాయతీల విఆర్‌ఒలు, రైతు భరోసా కేంద్రాల సహాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సొంత కార్యాలయం ఉండాలనే మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలతో టిడిపి కార్యకర్తలకు, నాయకులకు ఉపయోగపడేలా కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరలోనే కార్యాలయాన్ని ప్రారంభించుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నె రవీంద్ర, నాయకులు శనగా నారాయణరెడ్డి, మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు తోటా మహేష్ నాయుడు, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, నత్యనారాయణగౌడ్, షేక్ మస్తాన్‌వలి, సుబ్రమణ్యం, వెంకట్రావు, జిల్లాని, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-పొదిలి

జన విజ్ఞాన వేదిక, పొదిలి డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా సాయి చెకుముకి సైన్స్ సంబరాలు నేడు పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఉదయం 9 గంటల నుండి మొదలవుతాయని ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు దాసరి గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో 36 మండలాలకు చెందిన మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ప్రథమ స్థానం పొందిన 57బందాల విద్యార్థులు పాల్గొంటున్నారు.

తర్లుపాడు : నేడు పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు జరుగనున్నట్లు జెవిటి జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి రఫీ శనివారం తెలిపారు. ఈ సైన్సు పరీక్షల్లో 36 మండలాల నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు పాల్గొంటారన్నారు.

ఆ పిల్లలకు ఇంటి వద్దే విద్య

ఎంఇఒ ఆంజనేయులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పక్షవాతం వలన మంచానికే పరిమితమైన విద్యార్థులకు ఇంటి వద్దకే వెళ్లి విద్యా బోధన చేయడం జరుగుతుందని ఎంఇఒ పి ఆంజనేయులు తెలిపారు. శనివారం మండలంలోని గోళ్లవిడిపి ఎస్సీపాలెంలోని విద్యార్థి ఎనిబెర యేసన్న ఇంటిని సందర్శించి ఇంటి వద్దనే విద్యా బోధన జరుపుతున్నట్లు అతని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు 120 మంది ఉన్నారని వారందరికీ రాగలిగిన విద్యార్థులకు యర్రగొండపాలెంలోని భవిత కేంద్రంలో విద్యావకాశాలు కల్పించి విద్యాబోధన జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. భవిత కేంద్రానికి రాని విద్యార్థులందరికీ ఇక్కడే వెళ్లి విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గోళ్లవిడిపి పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లు, టిఎల్‌ఎం, డ్రైరీ, లెసన్ ప్లాన్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఐఇఆర్‌డి గురువార్దన్‌రావు, ప్రధానోపాధ్యాయురాళ్లు అనుష, అరుణ, ఉపాధ్యాయులు సంతోషిలత, సలోమి పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

వివాహ వేడుకల్లో దారపనేని

ప్రజాశక్తి-పామూరు

తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన అద్దంకి కోటయ్య మనవరాలు, పెట్లూరు మాల్యాద్రి, జయ లక్ష్మమ్మ దంపతుల కుమార్తె తనూజ, వెంకట్రావుల వివాహ వేడుక శనివారం నిర్వహించారు ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్ల పాడు మాజీ ఎంపిటిసి చెనికల పెదమాల కొండయ్య, చెనికల వెంగమ్మ, మిరియం సుబ్బరాయుడు, దారపనేని కృష్ణ, చెనికల మాలకొండయ్య, మిరియం గురువయ్య, ఆలూరి రామయ్య, అద్దంకి నాగరాజు, అద్దంకి కోటయ్య, పోకనాయుడులు వధూవరులను ఆశీర్వదించారు.

నాణ్యమైన విద్యతో ఉజ్వల భవిష్యత్తు

ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అవకాశాలను వినియోగించుకొని ఉన్నతంగా స్థిరపడాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ తెలిపారు. స్థానిక ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో విద్య ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులతో శనివారం జరిగిన ముఖాముఖి సదస్సులో ఆయన పాల్గొన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి విజయభాస్కర్ మాట్లాడుతూ ఉన్నతంగా స్థిరపడాలంటే బాగా చదువుకోవాలని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని చదివినప్పుడే విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడగలరని అన్నారు. డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకొని సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం, హోదా పొందాలని, అది విద్య ద్వారానే సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కాపురం ఆలిండియా రేడియో డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ మాతంగి హేమలత, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ రమణమూర్తి, రీసెర్చ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఒంగోలు పట్టణ కమ్యూనిటీ మొబలైజర్ ఎం ఆదినారాయణ, దర్శి, ముండ్లమూరు కమ్యూనిటీ మొబలైజర్స్ గుంటూరు నాగమణి, గోపనబోయిన వెంకట్రావు, వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బెల్లంకొండ రాజశేఖర్

ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

వధువుకు ఎమ్మెల్యే గొట్టిపాటి ఆశీర్వాదం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామానికి చెందిన మోపర్తి రామారావు, శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై నూతన వధువు అఖిలను శనివారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బల్లికురవ మండలం రామాంజనేయపురం గ్రామంలో మారబత్తిని సుంకులయ్య, సుబ్బాయమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు సాయిరామ్, భవానిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. బల్లికురవ మండలం చినఅంబడిపూడి గ్రామంలో పల్లపు సూర్యనారాయణ ప్రభావతి దంపతుల నూతన గృహ ప్రవేశ మహోత్సవం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రత వేడుకల్లో పాల్గొన్నారు. మార్టూరులోని విజయలక్ష్మి కళ్యాణ మండపంలో నార్నె రంగారావు నాగశ్రీ దంపతుల కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు లక్ష్మీ సుజాత, చక్రధర్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బొప్పూడిలో ఉప్పుమాగులూరు వాసి కక్కెర నాగేశ్వరరావు కుమార్తె శ్రీసుప్రజ నిశ్చయ తాంబూలాల వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో బండారు చిన్న పుల్లయ్య(54) గుండెపోటుతో శనివారం అకాల మరణం చెందగా వారి భౌతిక కాయానికి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. గ్రామానికి చెందిన గుండాల హనుమంతరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జె.పంగులూరు మండలం బైటమంజు లూరు గ్రామంలో చక్రవరం భాస్కర్ రాజు సోదరుడు రామరాజు దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పర్యావరణ పరిరక్షణకు గోనె సంచులు పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సపోర్ట్ నూతలపాడు గంగ, దిపూడి గంగ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా క్లాత్ బ్యాగులను రెండు గ్రామాలలోని గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి హాని కలుగుతున్నందు వల్ల గుడ్డ సంచులను పంపిణీ చేస్తున్నట్లు రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు తమంతట తాము చైతన్యంతో ప్లాస్టిక్ వస్తువులను సాధ్యమైనంత వరకు వాడకుండా సాంప్రదాయ వస్తువులతో చేసిన వాటిని వాడి పర్యావరణానికి దోహదపడాలని సపోర్ట్ అధ్యక్షుడు గడ్డిపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతలపాడు సర్పంచ్ కాకర్లపూడి చెన్నయ్య, రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రీజనల్ చైర్మన్ భవనం రాజగోపాల్ రెడ్డి, సభ్యుడు రామకృష్ణారెడ్డి, రెండు గ్రామాల ప్రజలు, సపోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గోనె సంచులు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

పౌరాణిక నటుడు 'చెరుకూరి' మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పౌరాణిక నటుడు చెరుకూరి శ్రీరాములు(75) అనారోగ్యంతో మృతి చెందారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మండలంలోని బోడవాడ చేరుకొని శ్రీరాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాములు కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఏలూరి

అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-మేదరమెట్ల

కొరిశపాడు మండలం రావినూతల గ్రామ ఆర్ఎస్‌సిప్ క్రికెట్ గ్రౌండ్లో శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-14 క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టులో 16 మంది సభ్యులను తీసుకున్నారు. వీరు సెంట్రల్ జోన్ తరపున పేరేచర్ల గుంటూరు జిల్లాలో 18 నుంచి 25వ తేదీ వరకు జరిగే క్రికెట్ పోటీలలో ఆడవలసి ఉంటుంది. నాలుగు జిల్లాలు అయిన ప్రకాశం, గుంటూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల మధ్య జరిగే క్రికెట్ పోటీలలో ఈ జట్టు ఆడవలసి ఉంటుంది. గతంలో ఒంగోలులో జరిగిన పోటీలలో 116 మంది పాల్గొనగా 33 మందిని ఎంపిక చేశామన్నారు. శనివారం నాడు కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలో 16 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలెక్టర్లు డి శ్రీనివాస్, వాసు, భువన, కో కోచ్ శివ నాగేశ్వరరావు, బాబు, స్థానిక క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కంచర్ల నరసింహారావు, మోపర్తి శేషారావు పాల్గొన్నారు.

క్రికెట్‌కు ఎంపిక అయిన జట్టు

కులమతాలకు అతీతంగా సంక్షేమం: రావి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంత్రులకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన వర్క్ షాపులో కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సూచించినట్లు వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామనాథం బాబు పేర్కొన్నారు. ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామ సచివాలయం-2 పరిధిలో 178వ రోజు "గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని శనివారం ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సిఎం జగన్ చర్యలు తీసుకున్నారని వివరించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి "గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పర్చూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉండటం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 175కు 175 స్థానాలు సాధించే లక్ష్య సాధనలో పర్చూరు నియోజక వర్గం ప్రథమ స్థానంలో ఉండేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంకొల్లులో 'గడప గడపకూ'లో పాల్గొన్న రామనాథంబాబు

అర్హత ఉంటే ప్రభుత్వ పథకాలు: మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలోని 15 వార్డులో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ల పాటు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు మాట్లాడుతూ ప్రతి బిడ్డ చదువుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు 100 శాతం నేరుగా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. అర్హత ఉంటే ప్రతి ఒక్కరికీ పథకాలు మంజూరవుతాయని తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా లేని రీతిలో మూడేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాన్ని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మూడేళ్లలోనే 100 శాతం అమలు చేశామని గుర్తు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి రాజీవ్, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మూర్తి, చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్ జాస్తి బేబీ సరోజినీ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోపిదేవి వెంకట రమణారావు

నేడు కోల్ సొసైటీ నూతన భవనం ప్రారంభం

అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులు, క్యూరర్ల సహకార మార్కెటింగ్ సొసైటీ (కోల్ సొసైటీ) నూతన భవనాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డి తెలిపారు. ఒంగోలు నగరం భాగ్యనగర్ 1వ లైన్‌లో సొసైటీకి చెందిన సొంత స్థలంలో రూ.10 కోట్ల వ్యయంతో ఈ భవనం నిర్మించినట్లు ఆయన తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఇండస్ట్రియల్ బ్రాంచి రుణంతో నిర్మించిన 3 అంతస్తుల కమర్షియల్ భవనాన్ని కొన్ని సంస్థలకు బాడుగకు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రతి నెల బ్యాంక్ ఈఎంఐ చెల్లించేందుకు వెసులుబాటుగా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సంఘ కార్యకలాపాలకు ప్రత్యేక భవనం, గోడౌన్ కూడా నిర్మించామని పేర్కొన్నారు. ఈ భవన సముదాయం తమ సంఘ శాశ్వత ఆస్తిగా ఉండేందుకు వీలుందన్నారు. తమ సంఘం ద్వారా పొగాకు ఉత్పత్తిదారులు, క్యూరర్లకు విస్తృతంగా సేవలందించటానికి కొత్త భవనం దోహదపడుతుందన్నారు. కోల్ సొసైటీ నూతన భవనాన్ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ప్రారంభిస్తారన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పి మలికా గార్గ్, సంయుక్త కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్, పలువురు జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నూతన భవనాన్ని అత్యద్భుతంగా డిజైన్ చేసిన విశ్రాంత సూపరింటెండింగ్ ఇంజినీర్ మొలకలపల్లి వెంకటేశ్వర్లు, సకాలంలో నిర్మాణం పూర్తి చేయటానికి సహకారం అందించిన కేశవ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ సత్యనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల హెచ్‌ఎంకు బ్లాక్ బోర్డులు బహూకరిస్తున్న డాక్టర్ ఐ బాబూరావు

పాఠశాలకు బ్లాక్ బోర్డులు అందజేసిన రోటరీ

ప్రజాశక్తి-చీరాల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక చర్చి కాంపౌండ్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన బ్లాక్ బోర్డులను రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఐ బాబూరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా పాఠశాలలకు రోటరీ చేయూతను అందిస్తుందని అన్నారు. విద్యార్థులు బాగా విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు పోలుదాసు రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాజ్యోతి పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు: మండలంలోని పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న విద్యాజ్యోతి పుస్తకాలను ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కర్ అందజేశారు. ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భానుమతి, పాఠశాల కమిటీ చైర్మన్ కె సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

డెత్ డే కేక్‌ను కట్ చేస్తున్న పాలేటి రామారావు

ఘనంగా 'పాలేటి' మరణ దినోత్సవ వేడుకలు

డెత్ డే కేక్ కట్ చేసిన మాజీ మంత్రి

ప్రజాశక్తి-చీరాల

సాధారణంగా మనుషులలో ఎక్కువమది జన్మదినం, పెళ్లిరోజు, షష్టిపూర్తి వంటి వేడుకలను జరుపుకోవడం పరిపాటి. అయితే మాజీ మంత్రి, డాక్టర్ పాలేటి రామారావు మాత్రం వినూత్నంగా ఆలోచించారు. బతికి ఉండగానే మరణ దిన వేడుకలు జరుపుకోవాలని భావించారు. అంతేకాదు.. బంధువులు, స్నేహితులందరికీ మరణ దినోత్సవ వేడుకకు రావాలని కార్డులు కూడా పంపించారు. అనుకున్న విధంగానే శనివారం స్థానిక ఐఎంఏ హాలులో తన మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తన డెత్ డే కేకును కట్ చేసి.. పాస్టర్లకు, ఆత్మీయులకు పంచిపెట్టారు. తన మరణ దినోత్సవ వేడుకకు హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టుక గురించి ఆనందంగా ఉంటారని, మరణం గురించి మాత్రం తలుచుకోవటానికి ఎంతో భయపడతారని అన్నారు. మరణదినాన్ని ముందుగా గుర్తించినట్లయితే ఆ మనిషి తన బతుకు దినాలలో మంచి, చెడులను ఆలోచించి.. తప్పులను సరిచేసుకుంటూ అందరితో మంచిగా జీవిస్తారని అన్నారు. తాను 75 సంవత్సరాలు జీవించాలని నిర్ణయించుకున్నానని ప్రస్తుతం తన వయసు 63 సంవత్సరాలు కావడంతో ఇంకా 12 సంవత్సరాలు జీవిస్తానని.. అందుకే తాను 12వ మరణ దినోత్సవ వేడుకను జరుపుకుంటున్నానని తెలిపారు. వచ్చే ఏడాది కూడా 11వ మరణ దినోత్సవ వేడుకను జరుపుకుంటానని స్పష్టం చేశారు. దేశంలోనే మరణ దినోత్సవ వేడుకను తానే మొదటిసారిగా ప్రారంభించినట్లు తెలిపారు. ముందుగా పాస్టర్లు రత్నశేఖర్, రమేష్‌బాబు, రాజేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దేవరపల్లి బాబురావు, గుమ్మడి ఏసురత్నం, నీలం శామ్యూల్ మోజెస్ పాల్గొన్నారు.

రైతుకు చేయూత ఏదీ?

మాండూస్ తుపాను రైతును కోలుకోలేని దెబ్బతీసింది. భారీవర్షాలకు పంటలన్నీ నీటమునిగాయి. నాలుగు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లక్ష ఎకరాల్లో పంటలు పోయాయి. అంచనాలకు మించి నష్టం జరిగింది. వ్యవసాయశాఖ పరిధిలోని పంటలు 67 వేల ఎకరాల్లో దెబ్బతినగా.. పొగాకు పంట సాగులో మూడొంతులు చేజారింది. వారం రోజులు గడిచింది. పంటలు చేతికి అందవని తేలింది. ప్రత్యామ్నాయంగా కొన్ని పంటలు వేసుకోవడానికి అవకాశం ఉంది. మినుము, పెసర, నువ్వు వంటి పంటలకు సమయం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. రైతులకు జరిగిన నష్టం రూ.500 కోట్లకు పైగానే ఉంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి చేయూత అందేదీ స్పష్టత లేదు. ఎకరాకు రూ.50 వేలు నష్టం వాటిల్లింది. వరి, మిర్చి, బొబ్బర్లు, మినుము పంటలకు భారీగానే నష్టం జరిగింది. పంట నష్టాలను అంచనా వేసే పనిలో వ్యవసాయశాఖ నిమగ్నమై ఉంది. ప్రభుత్వం నుంచి రైతులకు చేసే సాయం ఏమిటనేదీ ఇప్పటికీ వెల్లడి కాలేదు. మంత్రులకు పట్టలేదు. ఇన్‌ఛార్జి మంత్రి జిల్లా వైపు కన్నెత్తి కూడా చూడలేదు. సీనియర్ నేతలూ అదే దారిలో ఉన్నారు. పార్టీ కార్యక్రమాలు, గడపగడపకూ తిరగడం వంటి అంశాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రైతులకు ఇంత నష్టం జరిగినా పర్యటనలు కూడా లేవు. అధికారులు పర్యటించి పంటలను పరిశీలిస్తున్నారు. అధికారులు మాత్రం రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వలేకపోతున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలు ఎకరాకు కనీసం రూ.25 వేలు ఇస్తే తప్ప బయటపడే పరిస్థితి లేదు. పొగాకు రైతులకు ఏ దారీ కనిపించడం లేదు. కేంద్రం పరిధిలో ఈ పంట ఉంది. కేంద్రం స్పందించే పరిస్థితీ లేదు. పొగాకు బోర్డు నుంచి నష్టాలు అంచనా వేసే పనిలోనే స్పందన లేదు. బ్యారన్‌కు కనీసం రూ.50 వేలు నష్టం వాటిల్లింది. పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఈ పంట నష్టాలపై ఎటువంటి స్పందన లేదు. రైతులను వదిలేశారు. సంక్షేమ పథకాలు తప్ప మిగతా వాటికి నిధుల్లేవనే సంకేతాలే ఇస్తున్నారు. వ్యవసాయం కుదేలైంది. దీనిపై ఇప్పటికీ సమీక్ష కూడా పెట్టలేదు. ప్రజాప్రతినిధులు సాదాసీదా కార్యక్రమాల్లోనే ఉన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు స్పందించి ఆదుకోవాలని అధికారులను కోరుతున్నారు. సిపిఎం జిల్లా నేతలు కూడా రైతులను ఆదుకోవాలని అధికారులకు విన్నవించారు. ఏదేమైనా పంటనష్టం రూ.కోట్లలో ఉంది. ఆదుకుంటామనే భరోసా మాత్రం ప్రభుత్వం నుంచి కనిపించడం లేదు.

పాలకపక్ష ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలకు సిఎం జగన్ మరోసారి హెచ్చరికలు చేశారు. గడపగడపకూ వెళ్లాల్సిందేనని చెప్పారు. బాగా పనిచేసిన వారికే టిక్కెట్లు ఇస్తామని తేల్చేశారు. జనంలోకి వెళ్లడాన్నే ప్రాతిపదికగా తీసుకుని పోటీచేసే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ముగ్గురు నేతలు వెనుకంజలో ఉన్నారు. వారిజాబితా కూడా వెల్లడైంది. వీరెవరో తెలిసిందే. నెలలో 16 రోజులు గడపగడపకూ వెళ్లాలని సిఎం జగన్ నిర్దేశించారు. ఇంకా సచివాలయానికి ముగ్గురు పార్టీ నుంచి కన్వీనర్లను పెట్టాలని, వాలంటీర్‌కు మరో ఇద్దరు గృహవర్కర్లను పెట్టాలని సూచించారు. వీరంతా వార్డుల్లో జనం కదలికలు, అవసరాలు తీర్చేందుకు దృష్టి సారించాలని సూచించారు. సంక్షేమ పథకాల ప్రచారం తీవ్రతరం చేయాలని చెప్పారు. ఇంటింటికీ వెళితేనే మీపై ఉన్న వ్యతిరేకత తగ్గుతుందని నేతలకు దిశానిర్దేశం చేశారు. అయితే నేతలకు మాత్రం ఈ కార్యక్రమం ప్రహసనంగా మారింది. సీనియర్లు ఆరోగ్యాల రీత్యా తిరగలేకపోతున్నారు.

తెలుగుదేశం నేతలు వేగం పెంచారు. పంటనష్టాల పరిశీలనకు పెద్ద ప్రాధాన్యత ఇచ్చారు. ఈ విషయంలో పాలకపక్షం నేతలకన్నా ముందున్నారు. ఇంకా నియోజకవర్గాల్లో 'ఇదేం కర్మ...' ఆందోళనలనూ ఉధృతం చేశారు. ఎన్నికల దృష్టితోనే తెలుగుదేశం నేతలు కూడా కదులుతున్నారు. జనంలోనే ఉండేందుకు ప్రతి కార్యక్రమానికీ హాజరవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో వాటికి కూడా క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. వైసిపి నేతలకు పోటీగా గ్రామాల్లో తెలుగుదేశం నేతలు తిరుగుతున్నారు. పోటాపోటీగానే కార్యక్రమాలు సాగుతున్నాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్లపై ఫిర్యాదులు పెరిగాయి. నియోజకవర్గాలు, మండలాల్లో పలువురు బోగస్ ఓట్లపై అర్జీలు ఇస్తున్నారు. వీటిపై యంత్రాంగం ఎలా స్పందిస్తుందో చూడాలి. ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగితే ఎన్నికలపైనా ప్రభావం చూపుతాయి. సాధారణ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అలజడి రేగే ప్రమాదం ఉంది. తక్షణం ఓటర్ల జాబితాలు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.